అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
బుధవారం 16, జనవరి 2024 | సంపుటి :02 | సంచిక :291 | పేజీలు :05


## ధైర్యం ఉంటే రా..



- లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం.. నువ్వు సిద్ధమా ?
- డేట్, టైం, ప్లేస్ నువ్వే చెప్పు
- సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్
- ఫార్ములా ఈ కార్ కేసులో ముగిసిన ఈడీ విచారణ
- సుమారు 7 గంటల పాటు ప్రశ్నలు

05

## జిన్నింగ్ మిల్లులో అగ్నిప్రమాదం

### వెయ్యి క్వింటాళ్ల పత్తి దగ్ధం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని మీనాక్షి జిన్నింగ్ మిల్లులో గురువారం సాయంత్రం అగ్ని ప్రమాదం జరిగింది. సుమారు వెయ్యి క్వింటాళ్ల పత్తి మంటల్లో కాలిపోయినట్లు తెలిసింది. అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పి వేస్తున్నారు. విద్యుద్ఘాతంతో ఈ అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నట్లు సమాచారం. సీఐ నాగార్జునరావుతో పాటు పోలీసులు ఘటనస్థలికి చేరుకున్నారు.

– అక్షరదర్బార్, కాటారం

# తర్జన భర్జన



- పంచాయతీ ఎన్నికలపై మల్లగుల్లాలు
- ఎలా ముందుకెళ్లాలన్న అంశంపై సందిగ్ధం
- త్వరగా నిర్వహించాలని హైకమాండ్ ఆదేశాలు

02

- పరిష్కార మార్గాలు అన్వేషిస్తున్న ప్రభుత్వ పెద్దలు
- బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై అనుమానాలు ?
- డెడికేషన్ కమిషన్‌కు చట్టబద్ధతపై నీలినీడలు !

పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోటా కేటాయింపుపై సందిగ్ధత నెలకొన్నది. డెడికేషన్ కమిషన్‌కు చట్టబద్ధతపై నీలినీడలు కమ్ము కుంటున్నాయి. 2024 జనవరి 31న సర్పంచుల పదవీకాలం ముగియడంతో అప్పటి నుంచి ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. దీంతో ప్రజలే కాకుండా పార్టీల నాయకులూ ఇబ్బందులు పడాల్సి వస్తోంది. నిధులు ఆగిపోగా, మాజీ సర్పంచ్‌ల బిల్లులు పెండింగ్‌లోనే ఉన్నాయి. ఇలాంటి కొన్ని చిక్కుముడులు పంచాయతీ ఎన్నికలకు ప్రతిబంధకంగా మారుతున్నాయి. మరోపక్క వీలైనంత త్వరగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ హైకమాండ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇప్పటికే ఆదేశించింది. దీంతో ఎలా ముందుకెళ్లాలో తెలియక సర్కార్ తర్జనభర్జన పడుతున్నట్లు సమాచారం. ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వ పెద్దలు పరిష్కార మార్గాలు అన్వేషిస్తున్నట్లు తెలుస్తోంది. – అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

## రేపటి నుంచి పోలీస్ క్రీడలు

సీపీ అంబర్ కిషోర్ ఝా



03



## చంపి.. గొయ్యిలో పాతిపెట్టి

03

- వివాహిత దారుణ హత్య
- కుటుంబ సభ్యులపైనే అనుమానాలు
- మానుకోట సిగ్నల్‌కాలనీలో దారుణం
- ఇంటికి తాళంవేసి నిందితులు పరార్

### పీడీఎస్ రైస్ అక్రమాలపై

# కలెక్టర్ సీరియస్

'అక్షరదర్బార్' కథనాల ఎఫెక్ట్... సివిల్ సప్లైలో కుదుపు




- ఏనుమాముల గోదాము సందర్శించిన ఉన్నతాధికారులు
- బియ్యం నిలువలు పరిశీలించిన డీఎస్ఓ, డీఎం తదితరులు
- తూకం వేయకుండా డీలర్లకు బియ్యం అందజేతపై విచారణ
- సన్న బియ్యం ఇస్తూ డీలర్ల నుంచి క్యాష్ కలెక్షన్ చేస్తుండటంపైనా ఆరా
- రేషన్ షాపుల డీలర్లతో స్పెషల్ గా సమావేశం
- రైస్ మిల్లర్ కుటుంబానికి రేషన్ షాపు ఉండటంపై సర్వత్రా చర్చ
- అక్రమార్కులను కాపాడేందుకు కొందరు ప్రయత్నం

05

పౌరసరఫరాల సంస్థకు చెందిన వరంగల్ ఏనుమాముల మండల లెవెల్ స్టాక్ (ఎంఎల్ఎస్) పాయింటు గోదాము అక్రమాలకు కేరాఫ్ గా మారటంపై ఉన్నతాధికారులు దృష్టి సారించారు. గురువారం పౌరసరఫరాల శాఖ జిల్లా వరంగల్ జిల్లా అధికారి (డీఎస్ఓ) కిష్టయ్య, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ (డీఎం) సంధ్యారాణి, డీటీసీఎస్ లు ఏనుమాముల గోదామును సందర్శించారు. గోదాములో దొడ్డు, సన్న బియ్యం బియ్యం నిల్వలను పరిశీలించారు. రేషన్ షాపుల డీలర్లకు తూకం వేసి కాకుండా బ్యాగులెక్కన ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) రైసును అందజేస్తున్నారని, రేషన్ డీలర్లకు సన్న బియ్యం ఇచ్చి గోదాము వద్ద కొందరు ముడుపులను వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై ఆరా తీశారు. ఈ గోడౌన్ పరిధిలోని ఓ రైస్ మిల్లర్ తన భార్య పేర రేషన్ షాపు నిర్వహిస్తూ కొందరు సివిల్ సప్లై అధికారుల సహకారంతో రేషన్ డీలర్ల నుంచి, గోడౌన్ నుంచి తన సొంత వెహికల్స్ ద్వారా పీడీఎస్ రైస్ ను తన రైస్ మిల్లుకు తరలిస్తున్న వైనంపై 'అక్షరదర్బార్' పత్రికలో వరుస కథనాలు ప్రచురితమైన విషయం తెలిసిందే.

-అక్షరదర్బార్, వరంగల్

## అతి వేగానికి తల్లీకూతురు బలి

- యాదాద్రి జిల్లా రాయగిరి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
- హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై లారీని ఢీకొట్టిన కారు
- ఐదుగురికి తీవ్ర గాయాలు.. దవాఖానకు తరలింపు
- మృతుల స్వస్థలం కేసముద్రం మండలం వెంకట్రాం తండా..

03



గురువారం
16.01.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక




- ఎలా ముందుకెళ్లాలన్న అంశంపై సందిగ్ధం
- త్వరగా నిర్వహించాలని హైకమాండ్ ఆదేశాలు
- పరిష్కార మార్గాలు అన్వేషిస్తున్న ప్రభుత్వ పెద్దలు
- బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై అనుమానాలు ?
- డెడికేషన్ కమిషన్‌కు చట్టబద్ధతపై నీలినీడలు !

# తర్జనభర్జన

## పంచాయతీ ఎన్నికలపై ప్రభుత్వం మల్లగుల్లాలు

**అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి:**

పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోటా కేటాయింపుపై సందిగ్ధత నెలకొన్నది. డెడికేషన్ కమిషన్‌కు చట్టబద్ధతపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. 2024 జనవరి 31న సర్పంచుల పదవీకాలం ముగియడంతో అప్పటి నుంచి ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. దీంతో ప్రజలే కాకుండా పార్టీల నాయకులూ ఇబ్బందులు పడాల్సి వస్తోంది. నిధులు ఆగిపోగా, మాజీ సర్పంచ్‌ల బిల్లులు పెండింగ్‌లోనే ఉన్నాయి. ఇలాంటి కొన్ని చిక్కుముడులు పంచాయతీ ఎన్నికలకు ప్రతిబంధకంగా మారుతున్నాయి. మరోపక్క వీలైనంత త్వరగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ హైకమాండ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇప్పటికే ఆదేశించింది. దీంతో ఎలా ముందుకెళ్లాలో తెలియక సర్కార్ తర్జనభర్జన పడుతున్నట్లు సమాచారం. ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వ పెద్దలు పరిష్కార మార్గాలు అన్వేషిస్తున్నట్లు తెలుస్తోంది.

### కోటా మించిపోయే అవకాశం..

రాష్ట్రాలు తమకు నచ్చిన రీతిలో రిజర్వేషన్లు కేటాయిస్తుండంతో సుప్రీంకోర్టు కొన్ని మార్గదర్శకాలు విడుదల చేసింది. బీసీ రిజర్వేషన్లకు డెడికేషన్ ఏర్పాటు చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర వర్గాల రిజర్వేషన్ల కోటా 50 శాతం మించరాదని నిర్దేశించింది. దీని ప్రకారం బీసీలకు 42 శాతం కోటా కేటాయిస్తే ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లను కలుపుకొంటే 64 శాతం మించిపోయే అవకాశం ఉంటుంది. రాజ్యాంగం ప్రకారం జనాభా, కులగణన చేపట్టే అధికారం కేంద్రానికి మాత్రమే ఉంటుంది. ఒకవేళ ఏదేని రాష్ట్రంలో నిర్వహించాలంటే కేంద్రం నియమించే నోడల్ అధికారి నేతృత్వంలో ఈ ప్రక్రియను చేపట్టాల్సి ఉంటుంది. మరోపక్క

### అధికారులు సన్నద్ధం

త్వరలో స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో గ్రామాల్లోని వివిధ పార్టీల నాయకుల ఆశలకు జీవం పోసినట్లయింది. మరోపక్క రాష్ట్ర ఎన్నికల సంఘం జీపీ ఎన్నికల నిర్వహణకు కసరత్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే గ్రామాల్లో ఓటర్ల జాబితా, వార్డుల విభజన ప్రక్రియను అధికారులు సిద్ధంచేశారు. ఈమేరకు ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేపట్టాలని ఎన్నికల సంఘం ఆదేశాలు కూడా జారీచేసింది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అధికారులు, సిబ్బంది వివరాలను 'టీపోల్'లో అప్‌లోడ్ చేయాలని సూచించింది. ఇప్పటి వరకు గ్రామ పంచాయతీల వారిగా అమల్లో ఉన్న రిజర్వేషన్ల వివరాలను జిల్లా అధికారుల నుంచి సేకరించింది. ఓటర్ల జాబితాను గ్రామ పంచాయతీ వార్డుల వారిగా విభజించి అభ్యంతరాల స్వీకరణ అనంతరం తుది జాబితాను కూడా ప్రకటించింది.

### సర్కారుకు అందని నివేదిక..

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చింది. కులగణన సర్వే, బీసీ కమిషన్ ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు కేటాయిస్తామని, ప్రత్యేక కమిషన్ అవసరంలేదని మొదట సర్కారు వాదిస్తూ వచ్చింది. ప్రతిపక్షాలు, రాజ్యాంగ నిపుణులు, బీసీ సంఘాల నాయకులు డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేయకుండా కోటా ఇవ్వడం సాధ్యంకాదని తేల్చిచెప్పారు. దీంతో నవంబర్ 4న భూసాని వెంకటేశ్వర్‌రావు నేతృత్వంలో డెడికేషన్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నెల రోజుల్లోనే కమిషన్ నివేదిక సిద్ధం చేయాలని సూచించినప్పటికీ జనవరి రెండో వారం వచ్చినా అందలేదు.



# తప్పులు చేయొద్దు

- మీరు పొరపాట్లు చేసి మమ్మల్ని ఇబ్బందులు పెట్టొద్దు
- నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలి
- అధికారులకు మంత్రి సీతక్క దిశానిర్దేశం
- పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై సమీక్ష

అక్షరదర్బార్, హైదరాబాద్: అధికారులంతా నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా పని చేయాలని అన్నారు. అధికారుల మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు.  తెలంగాణ సచివాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి సీతక్క కీలక ఆదేశాలు జారీ చేశారు. అధికారులు నిబద్ధతతో పనిచేసి శాఖ గౌరవాన్ని నిలబెట్టాలన్నారు. శాఖకు వన్నె తెచ్చేలా పనిచేయాలని సూచించారు. శాఖపరంగా వాస్తవాలనే నివేదించాలని సీతక్క అన్నారు. మంత్రుల మెప్పుకోసం వాస్తవాలను దాచి పెట్టొద్దని చెప్పారు. అధికారులు, అమాత్యులు వేర్వేరు కాదన్నారు. మీరు పొరపాట్లు చేసి మమ్మల్ని ఇబ్బందుల పాలు చేయొద్దని చెప్పారు. ఎవరూ తప్పులు చేయొద్దు, జైలు పాలు కావద్దని అన్నారు. మీ కింది ఉద్యోగులతో సంప్రదింపులు జరపండి, వారి సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో పెండింగ్ బిల్లుల చెల్లింపు ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు. రూ. 300 కోట్ల ఎన్ఆర్ఈజీఏ బిల్లులను నిన్న విడుదల చేశామని మంత్రి సీతక్క అన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బాలరాజుపై కేసు

అక్షరదర్బార్, హైదరాబాద్ : బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై కేసు నమోదైంది. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలోని భ్రమరాంబ ఆలయం వద్ద నిన్న (గురువారం) రాత్రి పోలీసు విధులకు ఆటంకం కలిగించాడని మాజీ ఎమ్మెల్యే బాలరాజుపై ఎస్ఐ రమేశ్ ఫిర్యాదు చేశారు. ఈమేరకు గువ్వల బాలరాజు, పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, కాంగ్రెస్ ఎమ్మెల్యే చిక్కుడు వంశీ కృష్ణ ఆలయంలో ఉన్నాడని, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజును ఆలయంలోకి అనుమతించకపోవడంతో స్వల్ప ఘర్షణ చోటుచేసుకున్న సంగతి తెలిసిందే.



# కొత్త పెన్షన్లను విడుదల చేయాలి

## ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి వెంకన్న

అక్షర దర్బార్,కేసముద్రం : వృద్ధప్య,వితంతు,వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం నూతన పెన్షన్లను వెంటనే విడుదల చేయాలని ఎంసీపీఐయూ పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న డిమాండ్ చేశారు.గురువారం కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఎంసీపీఐయు పార్టీ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కంచ వెంకన్న మాట్లాడుతూ... రాష్ట్రంలో అర్హులైన వృద్ధులు,వితంతువులు,వికలాంగులు నూతన పెన్షన్ల కోసం దరఖాస్తులు చేసుకొని నెలలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ కొత్త పెన్షన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల వారందరిని సమీకరించి గ్రామ గ్రామాన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎసల్ల ఐలయ్య,రాజబోయిన యాకస్వామి,ఏర యాకయ్య, కంకల ఉప్పలయ్య, రాజబోయిన వెంకన్న, కంచరాముడు, ఎంసిపిఐయు నాయకులు బొల్లోజు రామోహనచారి, దరావత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పార్టీ జిల్లా కార్యదర్శి వెంకన్న

# మున్సిపల్ చైర్ పర్సన్ సోదా పరామర్శ..

అక్షర దర్బార్, పరకాల: పరకాల మున్సిపాలిటీ పరిధిలోని రాజపేట అంబేద్కర్ సెంటర్ లో నివాసం ఉంటున్న ఏకు రవి కుమారుడు ఏకు ప్రశాంత్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందగా పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ గురువారం పార్థివదేహానికి పూలమాల వేసి  అంత్యక్రియలలో పాల్గొన్నారు. వారితోపాటు స్థానిక కౌన్సిలర్ ఏకు రాజు, కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, యూత్ నాయకులు మచ్చ సుమన్, ఏకు బొబ్బిలి, మేకల దేవరాజ్, మడికొండ చంగల్ రావు, తదితరులు పాల్గొన్నారు.



## అతి వేగానికి

# తల్లీకూతురు బలి

- యాదాద్రి జిల్లా రాయగిరి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
- హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై లారీని ఢీకొట్టిన కారు
- ఐదుగురికి తీవ్ర గాయాలు.. దవాఖానకు తరలింపు
- మృతుల స్వస్థలం కేసముద్రం మండలం వెంకట్రాం తండా..

అక్షరదర్బార్, యాదాద్రి: యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్–వరంగల్ జాతీయ రహదారిపై ఇవాళ తెల్లవారుజామున అతివేగంగా దూసుకు వచ్చిన కారు అదుపుతప్పి వెనుక నుంచి లారీని బలంగా ఢీకొట్టింది. ఈఘటనలో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు భువనగిరిలోని దవాఖానకు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతులు మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం గాంధీపురం శివారు వెంకట్రాం తండాకు చెందిన



తల్లీకూతురు భూక్య అనూష (30), చైత్ర (6)గా పోలీసులు గుర్తించారు. అతి వేగం తల్లీకూతురును బలికొందంటూ కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ ఘటనతో స్వగ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

## చంపి.. గొయ్యిలో పాతిపెట్టి

- వివాహిత దారుణ హత్య
- కుటుంబ సభ్యులపైనే అనుమానాలు
- మానుకోట సిగ్నల్ కాలనీలో దారుణం
- ఇంటికి తాళంవేసి నిందితులు పరార్

అక్షరదర్బార్, మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సిగ్నల్ కాలనీలో దారుణం వెలుగుచూసింది. వివాహిత నాగమణి (35) హత్య కలకలం రేపింది. మహిళను హతమార్చి సిగ్నల్ కాలనీలోని ఇంటి ఆవరణలో గొయ్యి తీసి పూడ్చిపెట్టిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికుల ఫిర్యాదుతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పాతిపెట్టిన చోట తవ్వగా.. మృతదేహం బయటపడింది. కాటి లక్ష్మి (అత్త), కాటి రాములు (మామ), దుర్గ (ఆడపడుచు) మహేందర్ (ఆడపడుచు భర్త), గోపి (చనిపోయిన మహిళ భర్త)పై మృతురాలి కుటుంబసభ్యులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు. ప్రస్తుతం వీరంతా ఇంటికి తాళంవేసి పరారీలో ఉన్నారు.



మృతదేహాన్ని పూడ్చిపెట్టిన స్థలం

## కోల్ ఇండియా పోటీల్లో

# శ్రీనివాస్ కు గోల్డ్ మెడల్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని ఈసీఐఎల్ కంపెనీ అసోంసోల్ లో జరుగుతున్న కోల్ ఇండియా స్థాయి సాంస్కృతిక పోటీలలో భూపాల్ పల్లి ఏరియా కు చెందిన gv కార్మికులు/ కళాకారులు . కూచిపూడి నృత్యంలో కేటీకే 1వ గని కార్మికుడు ఆడిచర్ల శ్రీనివాస్, జనరల్ మజ్దూర్ కూచిపూడి నృత్యంలో ప్రథమ బహుమతి సాధించి గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నాడు. అలాగే భారతీయ జానపద గ్రూప్ డాన్స్ లో భూపాల్ పల్లి కళాకారులు అడిచర్ల శ్రీనివాస్,ఎం కేశవులు, యు సురేష్, జి రవి, బి రాజ్ కుమార్, జె నరేష్, ఆర్ విజయ్ కుమార్ లు తృతీయ స్థానం సాధించి బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్నారు. వీరికి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ఎస్ ఓ టు జి ఎం ఎస్ కవింద్ర, పర్సనల్ మేనేజర్ మారుతి అభినందనలు తెలియజేశారు. కోల్ ఇండియా స్థాయిలో బహుమతులు తీసుకురావడం చాలా గర్వకారణం అని ఈ సందర్భంగా జిఎం రాజేశ్వర్ రెడ్డి అభినందించారు.




## రేపు విద్యుత్ సరఫరా బంద్

అక్షర దర్బార్, రేగొండ: మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమ్మతుల కారణంగా రేపు (శుక్రవారం )విద్యుత్ సప్లై బంద్ చేస్తున్నట్లు రేగొండ విద్యుత్ అధికారులు తెలిపారు. తిరుమలగిరి, నారాయణపూర్, చెన్నాపురం గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి ఉదయం 11 గంటల వరకు అలాగే రేగొండ, గడిపల్లి, రావులపల్లి, పెద్దంపల్లి గ్రామాలకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వారు తెలిపారు. వినియోగదారులు గమనించి అధికారులకు సహకరించాలని వారు కోరారు.

## సర్వే తనిఖీ

అక్షర దర్బార్, మహాదేవపూర్: రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వేను కాటారం సబ్ కలెక్టర్ మాయాక్ సింగ్ గురువారం తనిఖీ చేశారు. మండలంలోని బ్రాహ్మణపల్లి, అంబట్ పల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట మహాదేవపూర్ డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ, ఎంపీ ఓ ప్రసాద్, అధికారులు ఉన్నారు.



## ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

### కాంగ్రెస్ పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్

అక్షర దర్బార్, నర్సంపేట : ఆక్రమణనకు గురైన ప్రభుత్వ భూములను పరిరక్షించాలని కాంగ్రెస్ పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ కోరారు. ఈమేరకు ఆయన గురువారం నర్సంపేట ఆర్డీవో ఉమారాణికి, ఎమ్మార్వో రాజేష్ కి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట పట్టణానికి చెందిన దొమ్మటి సత్యం అనే వ్యక్తి ఎన్జీవోస్ కాలనీలో సర్వే నెంబర్ 111 లోని 3 నుండి 4 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ఇంటితో పాటు కర్ర కోత మిల్లు నిర్మాణం చేశాడని, అలాగే మల్లంపల్లి రోడ్డులో అక్రమంగా నిర్మించిన సత్యం ఫంక్షన్ హాల్, ఖానాపూర్ రోడ్డులో అక్రమంగా అనుమతులు లేకుండా నిర్మించిన ఫంక్షన్ హాల్ స్థలాలపై సర్వే నిర్వహించి అక్రమణకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలనికోరారు.



ఆర్డీవో ఉమారాణికి వినతిపత్రం ఇస్తున్న రాజేందర్

## రేపటి నుంచి పోలీస్ క్రీడలు

### - సీపీ అంబర్ కిషోర్ ఝా



అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమిషనరేట్ మూడవ వార్షిక గేమ్స్, స్పోర్ట్స్ మీట్ శుక్రవారం ఉదయం పది గంటలకు హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ప్రారంభం అవుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఓ ప్రకటనలో తెలిపారు. రేపటి నుంచి మూడు రోజుల పాటు జరిగే ఈ పోలీస్ క్రీడల్లో సెంట్రల్ జోన్, వెస్ట్ జోన్, ఈస్ట్ జోన్ తోపాటు, పోలీస్ అనుబంధ విభాగాలు, ఆర్మ్డ్ రిజర్వ్ విభాగాల పోలీస్ క్రీడాకారులు 12 క్రీడాంశాల్లో పోటీ పడుతారని, ఈ పోటీల విజేతలకు, పోలీస్ క్రీడాకారులకు క్రీడల ముగింపు రోజున బహుమతి ప్రధానం చేయడంతో పాటు వచ్చే నెలలో కరీంనగర్ లో జరిగే రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడా పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ప్రజలు తిలకించి పోలీస్ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఈ క్రీడలను విజయవంతం చేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# వేటు వేయాల్సిందే!

- ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్
- 4 వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలివ్వాలని విజ్ఞప్తి



అక్షరదర్బార్, హైదరాబాద్: బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. 10 మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసి 9 నెలలవుతున్నా స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని పిటిషన్లో పేర్కొంది. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా ఎస్ఎల్పీ దాఖలు చేయగా, మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా రిట్ పిటిషన్ను దాఖలు చేశారు. హైకోర్టు తీర్పు ఇచ్చి 6 నెలలైనా ఇప్పటికీ స్పీకర్ చర్యలకు ఉపక్రమించలేదని బీఆర్ఎస్ తెలిపింది. కనీసం నోటీసు కూడా ఇవ్వలేదని పిటిషన్‌లో పేర్కొంది. గతంలో కేశం మేఘా చంద్ర కేసులో ఇచ్చిన తీర్పు అమలుచేయాలని కోరింది. పార్టీల ఫిర్యాదులపై స్పీకర్ 3 నెలల్లో నిర్ణయం చెప్పాలని కేశం మేఘా చంద్ర కేసులో తీర్పు రాగా మేఘా అందుకు అనుగుణంగా స్పీకర్ నిర్ణయం తీసుకోవట్లేదని ఆరోపించింది. 4 వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలివ్వాలని సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేసింది.

గురువారం
16.01.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

# పెండింగ్ పనులను పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో పీఆర్ అధికారులతో రివ్యూలో ఎమ్మెల్యే జీఎస్సార్..
- అభివృద్ధి పనుల్లో ఆలస్యంపై పిఆర్ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యానారాయణ రావు

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి భూపాలపల్లి నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. గురువారం భూపాలపల్లి మంజూర్ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పీఆర్ ఎస్ఈ, ఈఈ, డీఈ, ఏఈ లతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే పలు అభివృద్ధి పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని గ్రామాలల్లో రోడ్ల అభివృద్ధి పనులను ఎందుకు ప్రారంభించలేదని, అందుకు గల కారణాలను తెలుసుకుని అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు గుత్తేదారులతో పనులను యుద్ధ ప్రాతిపదికన పనులను ప్రారంభించి నెల రోజుల లోపు పూర్తి చేయించాలని ఆదేశించారు కొన్ని గ్రామాలల్లో మహిళా సమైఖ్య భవనాలకు శంకుస్థాపన చేసి నెలలు గడుస్తున్నా, పనులు పూర్తి చేయకపోవడం పట్ల అధికారులపై ఎమ్మెల్యే ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు అదేవిధంగా, కొన్ని చోట్ల ఇంకా జీపీ బిల్డింగ్స్ నిర్మాణ పనులు ఎందుకు ప్రారంభం కాలేదని, ఆ పనులను కూడా త్వరలోనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు.

# ఆత్మగౌరవ యాత్రను జయప్రదం చేయాలి

- తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముద్దసాని వెంకటేశ్వర్లు


మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

అక్షర్ దర్బార్,తొర్రూరు: ఈనెల 19న మానుకోటలో జరిగే ఉద్యమకారుల ఆత్మగౌరవ యాత్రను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముద్దసాని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర కోసం ఆనాడు అడ్డుపడిన తెలంగాణ ద్రోహులకు తరిమికొట్టిన ఘనత ఉద్యమకారులదేనని అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించారని, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యమకారుల డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఉద్యమకారుల ఆత్మగౌరవ యాత్ర అనంతరం శ్రీ వెంకటేశ్వర ఆలయం నుండి ర్యాలీగా అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉద్యమకారుల సంఘం జిల్లా కోఆర్డినేటర్ కొండ వెంకన్న, డివిజన్ అధ్యక్షుడు అన్నపురం వెంకన్న గౌడ్, గౌరవ అధ్యక్షుడు గుద్దేటి మల్లయ్య, మండల అధ్యక్షుడు తాళ్ల మల్లయ్య గౌడ్, నాయకులు వాసిరెడ్డి నరసింహారెడ్డి, మన్నెం వెంకన్న, ప్రతాపని లక్ష్మయ్య, కోదునూరి సధాకర్, వేల్పుల వెంకన్న, పైండ్ల వెంకటయ్య, మంగళపల్లి నాగరాజు, హుస్సేన్ నాయక్, పంజాల బుచ్చిరాములు గౌడ్, మహంకాళి దేవేందర్, రమేష్, పంతం సురేందర్, సుధాకర్, యాకయ్య, విద్యాసాగర్, అనంతరెడ్డి, కేదారి, బుచ్చిరెడ్డి, గద్దల బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేకు ప్రజలు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- ప్రతిష్టాత్మకంగా నాలుగు పథకాల సర్వే ప్రారంభం

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రతా కార్డులు, ఇందిరమ్మ ఇండ్లుకు లబ్ధిదారుల ఎంపికకు నాలుగు ప్రతిష్టాత్మక పథకాల అమలుకు సర్వే ప్రారంభం అయినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం గణపురం మండలం, చెల్పూర్ గ్రామ పంచాయతి పరిధిలోని కుందూరుపల్లిలో జరుగుతున్న రైతు భరోసా విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలుకు జిల్లాలో సర్వే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈ సర్వేలో భాగంగా పర్యవేక్షణకు అన్ని మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించగా, విచారణ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వివరాలను సేకరిస్తున్నాయని ఆయన వివరించారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలుకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిర్వహణకు ప్రజల సహకారం అందించాలని ఆయన సూచించారు. 16 నుండి 20వ తేది వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. గణపురం మండలంలో 691 మంది నూతన రేషన్ కార్డులకు సమగ్ర కుటుంబ సర్వేలో నమోదు అయ్యారని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ భాస్కర్, ఏఈఓ కళ్యాణ్, ఆర్ఐ రహ్మద్ పాషా, సర్వేయర్ నిరంజన్ పాల్గొన్నారు.

## ఎస్సైకి తప్పిన ప్రమాదం

### అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

అక్షరదర్బార్, వరంగల్ : మిల్స్ కాలనీ ఎస్సై సురేష్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామిని దర్శించుకునేందుకు వెళ్తుండగా కొత్తపల్లి శివారులో ఎస్సై ప్రయాణిస్తున్న కారు పొలాల్లోకి దూసుకెళ్లింది. టిప్పర్‌ను తప్పించబోయే క్రమంలో అదుపుతప్పి పల్టీలు కొట్టింది. కాగా, ఈ ప్రమాదం నుంచి ఎస్సై క్షేమంగా బయటపడ్డారు.


మాట్లాడుతున్న విద్యుత్ అధికారులు, పాల్గొన్న ప్రజలు

## కొండాపురంలో పొలంబాట

అక్షర దర్బార్, నల్లబెల్లి : మండలంలోని కొండాపురం గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ అధికారులు గ్రామంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పై రైతులు శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే స్పందించి విద్యుత్ అధికారులను గ్రామానికి పంపించారు.ఈ సందర్భంగా గ్రామంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు అన్నింటిని పరిష్కరిస్తామని, నూతనంగా నిర్మించబోయే సబ్ స్టేషన్ పనులు త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ ఏడిఈ లక్ష్మయ్య,డిఈ తిరుపతి, ఏఈ హరిబాబు,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, గ్రామ అధ్యక్షులు కొండ నారాయణ, మాజీ ఎంపిటిసి జిల్లా మునీందర్,ద్యాగల కృష్ణ , సురేష్, అశోక్, వెంకటేశ్వర్లు, పాషా, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పెద్దితోనే నర్సంపేట అభివృద్ధి

- రాష్ట్ర రైతు సమన్వయ సమితి డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర రైతు సమన్వయ సమితి డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి

అక్షర దర్బార్, నర్సంపేట : మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధులతోనే నర్సంపేట పట్టణ అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర రైతు సమన్వయ సమితి డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం బీఆ ర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ అధ్యక్షతన ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర రైతు సమన్వయ సమితి డైరెక్టర్ రాయుడు రవీందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నర్సంపేటకు మెడికల్ కళాశాల, జిల్లా ఆస్పత్రి నిర్మాణం చేపట్టి ఈ ప్రాంత అభివృద్ధికి పెద్ది కృషి చేశాడని అన్నారు పాకాలకు రంగయ్య చెరువుకు గోదావరి నీళ్లు తీసుకువచ్చి నర్సంపేట నియోజకవర్గం లో గొలుసుకట్టు చెరువులు ఉగాది రోజు మత్తలు పడుతున్నాయంటే అవి పెద్ది చేసిన కృషి వల్లే సంవత్సరంలో రెండు పంటలు పండుతున్నాయని గుర్తు చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. టఫ్ అండ్ కో నిధులు నుండి అన్ని వార్డులకు సమానంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని పక్షపాత ధోరణితో వ్యవహరిస్తూ పట్టణంలో కొన్ని వాటిలో మాత్రమే పనులు చేపిస్తున్నారని ఒకటవ వార్డు నుండి తొమ్మిదవ వార్డు కేటాయించిన సుమారు 16 కోట్ల విలువ గల పనులను రద్దుచేసి తన సొంత ఎజెండా వ్యక్తిగత స్వార్థం కోసం అట్టి పనులను డైవర్ట్ చేయడం సరికాదని దీన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు క్లస్టర్ బాధ్యులు బండి రమేష్ ,BRS పట్టణ ప్రధాన కార్యదర్శి వెన్నుముద్దుల శ్రీధర్ రెడ్డి, కౌన్సిలర్లు రుద్ర మల్లీశ్వరి ఓం ప్రకాష్ ,నాగిశెట్టి పద్మ ప్రసాద్, ఎండి పాషా రాయిడు కీర్తి దుష్యంత్ రెడ్డి ,గందె పద్మా చంద్రమౌళి దేవుజు తిరుమల సదానందం రామసాయం శ్రీదేవి సుధాకర్ రెడ్డి ,బాణాల ఇందిర రాంబాబు ,పట్టణ మహిళా అధ్యక్షురాలు వాసం కరుణ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇర్ఫాన్, వార్డ్ అధ్యక్షులు బాబు, నాగిరెడ్డి, సాలన్న, దుగ్యాల రాజు దొంగల సురేష్ పెరమండ్ల ప్రభాకర్ రెడ్డి, ంండెబోయిన కోటి, ఆబోతు రాజు యాదవ్ ,నాయిని వేణు ,నరేందర్ రచ్చ రఘు, సాంబయ్య ,రాయరాకుల సారంగం, పెండ్యాల యాదగిరి, పెరమండ్ల రవి, బండి ప్రవీణ్, మేడిద శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ధైర్యం ఉంటే రా..

## డేట్, టైం, ప్లేస్ నువ్వే చెప్పు



- లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం.. నువ్వు సిద్ధమా ?
- సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్
- ఫార్ములా ఈ కార్ కేసులో ముగిసిన ఈడీ విచారణ
- సుమారు 7 గంటలపాటు ప్రశ్నలు

అక్షరదర్బార్, హైదరాబాద్: ఎక్కడైనా లై డిటెక్టర్ పరీక్షకు నేను వస్తా .. డేట్, టైం, ప్లేస్ నువ్వే చెప్పు. నీకు దమ్ము, ధైర్యం, నిజాయితీ ఉంటే ముందుకు రా.. అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. ఫార్ములా – ఈ రేస్ కేసులో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ ఈడీ విచారణ ముగిసింది. సుమారు 7 గంటలపాటు అధికారులు ప్రశ్నించారు. ఉదయం 10.40 గంటలకు ప్రారంభమైన విచారణ సాయంత్రం 5.40 గంటల వరకు కొనసాగింది. కేటీఆర్ విచారణ నేపథ్యంలో బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా చేరుకు న్నారు. కొందరు కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకొని వివిధ పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఈడీ కార్యాలయం ముందు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సుమారు 200 మంది పోలీసులు మోహరిం చారు. బాష్పవాయువు, వాటర్ కెనాన్ల వాహనాలు తెప్పించారు. ఈడీ ఆఫీసు వైపు వచ్చే వాహనాలను దారి మళ్లించారు. వాస్తవానికి కేటీఆర్ ఈనెల 7న హాజరు కావాల్సి ఉన్నా తాను రాలేనని చెప్పడంతో 16న విచారణకు హాజరుకావాలని ఈడీ అధికారులు మరోసారి నోటీసులు జారీ చేశారు. ఫార్ములా–ఈ రేస్‌లో నిబంధనల ఉల్లంఘనపై ఏసీబీ దర్యాప్తు చేస్తుండగా, ఇందులో ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశీ సంస్థకు నిధుల చెల్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసింది.

**కేసులతో కక్ష సాధింపు**

కాగా, విచారణ అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. తాను ఏ తప్పూ చేయలేదని, చేయబోనని, ఒకవేళ నేరం చేసినట్లు నిరూపితమైతే ఏ శిక్షకైనా సిద్ధమేనని కేటీఆర్ అన్నారు. కోర్టులు, జడ్జిలపై నమ్మకం ఉందని, ఏ తప్పు చేయకున్నా న్యాయస్థానాల మీద నమ్మకంతో విచారణకు హాజరయ్యానయని అన్నారు. ఒక్క రూపాయి అవినీతి చేయకున్నా విచారణకు హాజరయ్యాయని చెప్పారు. తనపై ఏసీబీ, ఈడీ కేసులు ఉన్నాయని, తనపై కూడా కుట్రపూరితం గా రేవంత్‌రెడ్డి కేసులు పెట్టించాడని ఆరోపించారు. లై డిటెక్టర్ పరీక్షకు తాను సిద్ధమని, రేవంత్ సిద్ధమా అని ప్రశ్నించారు. తేదీ, సమయం చెప్తే వస్తానని కేటీఆర్ సవాల్ విసిరారు.

# రహదారుల విస్తరణకు ఆటవీ భూములివ్వాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : రహదారుల విస్తరణకు అవసరమైన అటవీ భూములకు అనుమతులు మంజూరు చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనా రాయణ రావు తెలిపారు. గురువారం ఐడీఓసి కార్యాలయంలో అటవీ అనుమతులు మంజూరుపై అటవీ, జాతీయ రహదారులు, ఆర్ అండ్ పంచాయితి రాజ్ ఇంజినీరింగ్ అధికారులతో భూపాల పల్లి నియోజక వర్గ పరిధిలో పలు గ్రామాలకు మంజూరైన రహదా రుల విస్తరణ, నూతన రహదారులకు నిర్మాణాలకు అటవీ భూములు కేటాయింపుపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు సమీక్షా సమావేశం నిర్వ హించారు.. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ అటవీశాఖ మార్గదర్శకాల ప్రకారం నియోజక వర్గంలో మంజూరైన రహదారుల విస్తరణ, నూతన రహదారుల నిర్మాణానికి అటవీశాఖ భూములు కేటాయింపు చేయాలని కోరారు. రహదారుల విస్తరణ వల్ల ట్రాఫిక్ సమస్యలు తొలగి పోయి, ప్రమాదాలు నివారించవచ్చునని అన్నారు. గ్రామాల అభి వృద్ధికి రహదారులు దోహదపడుతాయన్నారు. రహదారుల విస్తర ణ పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో డి.ఎఫ్.ఓ నవీన్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వర్లు, నేషనల్ హైవే ఈ ఈ మనోహర్, పంచాయతీ రాజ్ ఈఈ వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

# కలెక్టర్ సీరియస్




- పీడీఎస్ రైస్ అక్రమాలపై జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ గరం
- ఏనుమాముల గోదాము సందర్శించిన ఉన్నతాధికారులు
- బియ్యం నిలువలు పరిశీలించిన డీఎస్ఓ, డీఎం తదితరులు
- తూకం వేయకుండా డీలర్లకు బియ్యం అందజేతపై విచారణ
- సన్న బియ్యం ఇస్తూ డీలర్ల నుంచి క్యాష్ కలెక్షన్ చేస్తుండటంపైనా ఆరా
- రేషన్ షాపుల డీలర్లతో స్పెషల్ గా సమావేశం
- రైస్ మిల్లర్ కుటుంబానికి రేషన్ షాపు ఉండటంపై సర్వత్రా చర్చ
- అక్రమార్కులను కాపాడేందుకు కొందరు ప్రయత్నం
- 'అక్షరదర్బార్' కథనాల ఎఫెక్ట్... సివిల్ సప్లయ్ లో కలకలం




అక్షరదర్బార్, వరంగల్: పౌరసరఫరాల సంస్థకు చెందిన వరంగల్ ఏనుమాముల మండల లెవెల్ స్టాక్ (ఎంఎల్ఎస్) పాయింటు గోదాము అక్రమాలకు కేరాఫ్ గా మారటంపై ఉన్నతాధికారులు దృష్టి సారించారు. గురువారం పౌరసరఫరాల శాఖ జిల్లా వరంగల్ జిల్లా అధికారి (డీఎస్ఓ) కిష్టయ్య, పౌరసరఫ రాల సంస్థ జిల్లా మేనేజర్ (డీఎం) సంధ్యారాణి, డీటీసీఎస్ లు ఏనుమాముల గోదామును సందర్శించారు. గోదాములో దొడ్డు, సన్న బియ్యం బియ్యం నిల్వలను పరిశీ లించారు. రేషన్ షాపుల డీలర్లకు తూకం వేసి కాకుండా బ్యాగులెక్కన ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) రైసును అందజేస్తున్నారని, రేషన్ డీలర్లకు సన్న బియ్యం ఇచ్చి గోదాము వద్ద కొందరు ముడుపులను వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై ఆరా తీశారు. ఏనుమాముల ఎంఎల్ఎస్ పాయింట్ గోదాము వద్ద డీలర్లకు తూకం వేసి కాకుండా బ్యాగు లెక్కన పీడీఎస్ రైసును అందజేస్తూ ప్రతినెల కొన్ని వందల క్వింటాళ్ల బియ్యాన్ని అక్రమార్కులు మిగుల్చుకొని రూ. లక్షల గడిస్తున్నారని, సన్న బియ్యం ఇస్తూ రేషన్ డీలర్ల నుంచి డబ్బు వసూలు చేస్తున్నారని, ఈ గోడౌన్ పరిధిలోని ఓ రైస్ మిల్లర్ తన భార్య పేర రేషన్ షాపు నిర్వహిస్తూ కొందరు సివిల్ సప్లై అధికారుల సహకారంతో రేషన్ డీలర్ల నుంచి, గోడౌన్ నుంచి తన సొంత వెహికల్స్ ద్వారా పీడీఎస్ రైస్ ను తన రైస్ మిల్లుకు తరలిస్తున్న వైనంపై 'అక్ష రదర్బార్' పత్రికలో వరుస కథనాలు ప్రచురితమైన విషయం తెలిసిందే. సుదీర్ఘకాలం నుంచి సాగుతున్న ఈ అక్రమ దందాపై వెలువడిన ఈ కథనాలు పౌరసరఫరాల శాఖలో కలకలం రేపాయి. జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి ఈ అక్రమాలపై సీరియస్ గా ఉన్నట్లు తెలిసింది. ఈ అక్రమాల్లో ఎవరెవరి పాత్ర ఉందనే కోణంలో ఆరా తీస్తున్నట్లు సమాచారం.

**- అక్రమాలపై విచారణ**

ఏనుమాముల గోడౌన్ లో సుదీర్ఘకాలం నుంచి సాగుతున్న ఈ అక్రమ దందాపై 'అక్షరదర్బార్' పత్రికలో వెలువడిన కథనాలు పౌరసరఫరాల శాఖలో కలకలం రేపాయి. జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి ఈ అక్రమాలపై సీరి యస్ గా ఉన్నట్లు తెలిసింది. ఈ అక్రమాల్లో ఎవరెవరి పాత్ర ఉందనే కోణంలో ఆరా తీస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో గురువారం డీఎస్ఓ కిష్టయ్య, డీఎం సంధ్యారాణి టీటీసీఎస్ లతో కలిసి ఏనుమాముల గో డౌను చేరుకున్నారు. గోదాములోని బియ్యం నిల్వలను పరిశీలించారు. దొడ్డు, సన్న బియ్యం నిల్వల వివరా లను తెలుసుకున్నారు. తూకం వేయకుండా డీలర్లకు గోదాం వద్ద బ్యాగు లెక్కన పిడిఎస్ రైసును అందజే యడం ద్వారా బియ్యం నెల నెల పెద్ద మొత్తంలో మిగు లుచుకుని సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలపై అధికారులు విచారణ జరిపినట్లు తెలిసింది. సన్నబి యానికి డీలర్ల నుంచి డబ్బు వసూలు చేస్తుండటంపై కూడా అధికారులు ఆరా తీసినట్లు సమాచారం. అనంతరం కలెక్టరేట్ లో ఉన్నతాధికారులు ఏనుమా ముల గోడౌన్ పరిధిలోని కొన్ని రేషన్ షాపుల డీలర్లతో సమావేశమైనట్లు తెలిసింది. ఈ సమావేశంలోనూ ప్రధానంగా అక్రమాలపైనే అధికారులు డీలర్ల నుంచి సమాచారాన్ని సేకరించినట్లు తెలిసింది.

### అక్రమార్కులను కాపాడే యత్నం?

ఏనుమాముల గోడౌను పరిధిలో పీడీఎస్ రైస్ అక్రమార్కులను కాపాడే ప్రయత్నం జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగా తమకు అనుకూలంగా ఉన్న కొన్ని రేషన్ షాపుల డీలర్ల నుంచి అక్రమాలేవి జరగడం లేదని, సన్న బియ్యం వసూళ్లు లేవని రాతపూర్వకంగా తీసుకుని అక్రమార్కులను సేఫ్ చేసే యత్నం జరుగుతున్నట్లు టాక్ వినబడుతుంది. ప్రధానంగా ఈ గోదాము వద్ద అక్రమాల్లో ఓ కీలకమైన అధికారి పాత్ర ఎక్కువగా ఉన్నట్లు ప్రచారంలో ఉంది. ఆ కీలకమైన అధికారి అక్రమాలు ఏమీ జరగటం లేదని ప్రభుత్వానికి నివేదిక పంపడం ద్వారా సేఫ్ జోన్ లో ఉండే పనిలో ఉన్నట్లు తెలుస్తుంది. ఓపెన్ గా జరుగుతున్న వ్యవహారాన్ని కూడా తప్పు అని ప్రభుత్వానికి నివేదిక పంపే పన్న లో ఉన్నట్లు సమాచారం . అంతేకాదు గతంలో అనేక ఆరోపణలు ఎదుర్కొన్న వారికి ఈ గోడౌను నిర్వహణ బాధ్యతలు అప్పగించడం పైనా విమర్శలు ఉన్నాయి. అలాగే ఈ గోడౌన్ పరిధిలో ఓ రైస్ మిల్లర్ తన కుటుంబం పేర రేషన్ షాపు నిర్వహిస్తుండటం, కొన్ని రేషన్ షాపుల నుంచి ప్రతినెల పీడీఎస్ రైస్ ను తన రైస్ మిల్లుకు తరలిస్తుండటం, గోడౌన్ నుంచి కూడా తన సొంత వెహికల్స్ ద్వారా మిగులు బియ్యాన్ని రైస్ మిల్లుకు చేర్చుతున్నాడనే ఆరోపణలపై బహిరంగ చర్చ జరుగుతున్నా ఇందుకు సహకరిస్తున్న అధికారులు తప్పు అని ప్రభుత్వానికి నివేదించేందుకు ప్లాన్ చేశారని తెలుస్తుంది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ తమ నెట్ వర్క్ ద్వారా వాస్తవాలను తెలుసుకొని అక్రమార్కులపై చర్యలు తీసుకుంటారని స్థానికులు ఆశిస్తున్నారు.